వసంత మింకా వీడ్కోలు తీసుకోలేదు. ఉషాదేవి కౌగిలి వీడి ఎంతో సమయం మించనే లేదు. అయినా మార్తాండుడు మామగారిలా మండిపడుతున్నాడు. అత్తగారిలా ఎండ చిటచిట లాడుతోంది.

పెరటి వైపు పచ్చని చెట్లు పరివేష్టించి ఉండటం వల్ల వంటింటి వైపు చల్లగానే ఉంది.

వంటింట్లో వసుంధర చల్ల చిలుకుతోంది. చిన్న కవ్వం కాదు. స్టీలు గిన్నె కాదు. నిలువెత్తు కవ్వం. పెద్ద పెరుగు కుండ.

పాలదాలిలో కాగుతున్న నిండు కుండలోని పాలు పొంగి కమ్మని వాసనలు గుమ్మరిస్తున్నాయి. చిలుకుతున్న చల్ల కుండ చుట్టూ చిందీ - నయా పైసల్లా రూపాయి బిళ్ళల్లా రూపు దిద్దుకుంటోంది.

వసుంధర మనసు ప్రేమతో పాలలా పొంగి పొర్లుతోంది. వయసు పొంగు చల్లలా చిలకాలని పులకించి పోవాలని, వెన్నలా ముద్ద కట్టాలని, పై పైకి తేలిపోవాలని, - కమ్మని నేయిగా కాగాలని, ఇంటి దీపమై వెలగాలని - ఏవో - ఏవేవో తీయని ఊహలు - కవ్వాన్ని తాడు చుట్టుకున్నట్లు. తీయని తలపులు, మనసు చుట్టుకుంటున్నాయి.

తామర తూళ్ళ లాంటి రెండు చేతులూ తాడును పట్టి ముందుకీ, వెనక్కీ ఊపుతుంటే, కవ్వం, దానితో పోటీగా వసుంధర సన్నని నడుమూ, నాట్యం చేస్తున్నట్లు ఊగుతున్నాయి.

మెత్తని పాదాలు నుతిమెత్తగా భూమాతను హత్తుని కదిలీ కదలనట్లు కదులుతున్నాయి. ఆమె పని పాటలు చేసుకుంటూ రకరకాల పాటలు పాడుకుంటూ ఉంటుంది.

రామదాసు కీర్తనలు లగాయితు రైతు బిడ్డ సినిమా పాటల వరకు, త్యాగరాయ కీర్తనల దగ్గర నుంచి, తులసీదాస్, హనుమాన్ చాలీసా వరకు ఆమె తీయని గాత్రానికి చిక్కి సొక్కి పోవలసిందే.

ఆ రోజూ, అలాగే పాడుకుంటోంది. ఏదో సినిమా పాట.

"నవనీత మెరుచౌ, నా మది రుచియై. చేత నుంచెదను, చలి చూడగ ఇటు రావోయి వనమాలి బిరబిరా. రావోయి. వనమాలీ -"

ఆమె గానానికి చల్ల కవ్వం కూడా తల ఊపుతున్నట్లు, తాళం వేస్తున్నట్లు గానూ ఉంది. కాని ఇంకా వనమాలి రావడం లేదు!

వంటింటికి ఎదురుగా ఉన్న గదిలోనే ఉన్నాడు శేష. ఆమె భర్త.

వంటింటికీ, గదికీ మధ్య పొడుగు పాటి హాలు ఉంది. అదే పడమ టిల్లు. పూజ గది. భోజనాల గది. అదే వారి సరిహద్దు. పవిత్రమైన హద్దూను.

వసుంధరా, శేషూ వయసులో ఉన్న భార్యా భర్తలే. కాని విచ్చలవిడిగా తిరగడానికి వీలు లేదు. ముచ్చటగా కబుర్లు చెప్పుకోవడం కుదరదు. ఆ పవిత్రమైన హాలే వారి హద్దులో పెడుతుంది. అది దాటి వసుంధర గదిలోకి గాని, శేష వంటింటిలోకి గాని సమయా సమయాలు పాటించకుండా రాకూడదు.

పాటే వలపు పిలుపు పిలుస్తోంది. పులకలెత్తిస్తోంది. 'మనసు పరుగులు తీస్తోంది. కాని శేష తనువు తొందర పడ్డానికి వీలు లేదు.

గది లోంచి పిల్లిలా అడుగులు వేస్తూ పెరటిలోకి వచ్చి, పెరటి గుమ్మం లోంచి ముందింటి హాల్లోకి తొంగి చూసి, నూతి వెనుక వైపు నుంచి చుట్టు తిరిగి పెరటి గుమ్మం నుంచి వంటింట్లో ప్రవేశించాడు.

అప్పటికి వసుంధర కూర్చుని వెన్న తీస్తోంది. భర్తని చూసి చిరునవ్వు నవ్వుతూ లేచి నుంచుంది. 'అతని చేతులో వెలక్కాయంత వెన్న ముద్ద పెట్టింది. అది తిని శేష, ఆ చేయి ఆమె కుడి బుగ్గకు పులిమాడు. ఎడమ చెక్కిలిని చేతిలో చిక్కించుకుని, వెన్న తిన్న పెదవులలో కమ్మని ముద్దు అద్దాడు.

ఆ తరువాత, తన రెండు చేతులూ ఆమె రెండు భుజాల మీద ఆన్చి కళ్ళల్లో కళ్ళు పెట్టి ఆరాధనగా చూశాడు. తన కడుపుకు పుష్టికరమైన ఆహారాన్ని మనసుకు పరిపూర్ణమైన ఆనందాన్ని అందిస్తున్న ఆమెను సందిట్లో చేర్చి అంతు లేని ముద్దుల్లో ముంచెత్తాలని ఉన్న తను నిస్సహాయుడు.


తడి కన్నులతో తక్షణం ఎలా వచ్చాడో అలా వెళ్ళిపోయాడు. పాలేర్లతో పెరట్లో ఏదో పని చేయించడంలో మునిగిపోయాడు.

* * * * *

పల్లెటూర్లు. పాడి, పంటలు, భాగ్యం, పొంగి పొర్లే సంసారం. కానైతే కుటుంబ యజమాని వాసుదేవరావు గారికి శక్తి తక్కువా, చాదస్త మెక్కువా.

ఆయనకి పిల్లలు చాలా మంది-పుట్టిపోయారు. బ్రతికి బట్ట కట్టింది ముగ్గురే. ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు. ఇద్దరు ఆడపిల్లలకీ పెళ్ళిళ్ళు అయి అత్తవా రిళ్ళకు వెళ్ళిపోయారు. మగ పిల్లవాడు శేష. అతని కాట్టే చదువబ్బలేదు. ఉద్యోగం చేయవలసిన అవసరమూ లేదు.

పొలాలన్నీ కౌలుకి ఇచ్చేశారు. కొద్దిగానే వ్యవసాయం చేస్తున్నారు. అపుడప్పుడు వెళ్ళి ఆ పొలం పనులు చేస్తుంటాడు. పాలేర్లని పెట్టి



వ్యవసాయం చేయిస్తున్నారు.

కోడలు వసుంధర. ఊళ్ళో సంబంధమే చేశారు. అందం, ఆరోగ్యం, అణకువ గల పిల్ల. మంచి పనిమంతురాలు.

తాయారమ్మగారు ఆయన భార్య. స్థూల శరీరం. కీళ్ళ నొప్పులతో ఎప్పుడూ ముక్కుతూ మూలుగుతూ ఉంటుంది. కోడల్ని సాధిస్తూ ఉంటుంది. వాసుదేవరావుగారు కొడుకును మృదువుగా మందలిస్తూ ఉంటారు.

మాసిన బట్టలు బిందెలో కుక్కి చెరువుకు బయలుదేరింది వసుంధర.

చెరువుకి దగ్గరలోనే ఆమె పుట్టిల్లు. చల్లగా మెల్లిగా పుట్టింట్లో దూరింది. తల్లి వేడి వేడి ఉప్మా వెండి గిన్నెలో పెట్టి కూతురికి అందించింది. అది ఆవురావురు మని మూడు నాలుగు ముద్దల్లో మింగేసింది. ఆ తరువాత తల్లి పెద్ద వెండి గ్లాసులో కాఫీ తెచ్చి అందించింది. అది నాలుగు గుక్కల్లో తాగేసి బిందె పట్టుకుని చెరువుకు వెళ్ళిపోయింది.

కూతురు పరిస్థితికి తల్లి చాలా బాధ పడింది. కాపరానికి వెళ్ళినప్పటి నుంచీ ఈ విధంగా తినడం, తాగడం వసుంధరకి అలవాటు అయింది. కావలసినవి చేసుకు తినడంలో, అదీ చాటు మాటు కావడం వల్ల, ఇలాంటి అలవాటు చేసుకోవలసి వచ్చింది.

అత్తవారింటి పరిస్థితి ప్రతికూలమైనా, భర్త అనుకూలుడు కావడం వల్ల ఆమెకి బాధ అనిపించడం లేదు. ముసిలి వాళ్ళు ఎన్నాళ్ళు పెత్తనం సాగిస్తారులే అనే ధీమా ఉంది.

చెరువు దగ్గర అట్టే జనం లేరు. బట్టలుతికి స్నానానికి దిగేసరికి శేషు కూడా వచ్చాడు.

చెరువులో ఎండకు నీరు మెరిసినట్లు వాళ్ళ కళ్ళు ఆనందంతో మెరిశాయి. ఇద్దరూ ఒకరి మీద ఒకరు నీళ్ళు జల్లుకున్నారు. ఒకరి వీపు ఒకరు రుద్దుకున్నారు. ఇద్దరు తొందర తొందరగా స్నానాలు ముగించి ఇంటి దారి పట్టారు. చడీ చప్పుడు కాకుండా శేషు గదిలోకీ, వసుంధర వంటింట్లోకీ ప్రవేశించారు.

పెద పొయ్యి మీద వంట. పొయ్యి మీద అన్నం పెడ మీద పప్పు వేసి తొందర తొందరగా వంట ముగించింది.

శేషు తండ్రికి నీళ్ళు తోడి నూతి దగ్గరే స్నానం చేయించాడు. ఆయన స్నానం ముగించి, పట్టు పంచె ధరించి నుదుట నామాలు దిద్ది దేవతార్చనకు కూర్చున్నాడు.

వంట పూర్తి కాగానే వసుంధర బంగారం పువ్వులు తాపిన పీట వాల్చి వెండి కంచం పెట్టి భర్తకు భోజనం వడ్డించింది.


అంత పథ్యం వంట. అదీ అత్తగారి పర్యవేక్షణలో వడ్డించాలి. పప్పు, చారు, బీరకాయ చప్పిడి కూర, నిమ్మకాయ ఊరగాయ.

చాలా మంది పిల్లలు పోవడం వల్ల ఆవిడకి అనేక రకాల భయాలు. అందుకని శేషుని చిన్నతనం నుంచి ఇలాంటి పథ్యం తిండితోనే పెంచుతోంది.

ఇలాంటి శక్తి లేని తిండి తినీ తినీ శేషు ఎంతో నీరసించి పోయాడు. తిండికి ముఖం వాచిపోయాడు.

భార్య కాపురానికి వచ్చాక అతని అదృష్టం తిరిగింది.

వసుంధర చాలా తెలివైనది, చురుకైనది. భర్త




నీరసం కాపురాని కొచ్చిన కొత్తలోనే తెలిసి పోయింది. కొత్తలో కొన్ని రోజులు భయభక్తులతో మెసిలినా, ఆ తరువాత వంటిల్లంతా ఆవిడ అజమాయిషీలోకి వచ్చేసింది.

అత్త మామ లెప్పుడూ ముందు ఇంట్లోనే కబుర్లు చెప్పుకుంటూ ఉంటారు. అపుడప్పుడు గుడికి దైవదర్శనానికో, పురాణం వినడానికో వెడుతూ ఉంటారు.

ఎవరైనా ఇంటికి వస్తే వారితో వ్యవహారాలు అనేక కబుర్లతో కాలక్షేపం చేస్తారు. ఈ కారణాల వల్ల వసుంధర కెంతో వీలు చిక్కుతుంది.

తనకీ, భర్తకీ ఇష్టమైన వంటలు చేసి వేరే దాచేస్తుంది. అత్తగారు అలా వెళ్ళగానే వడ్డిం చేస్తుంది. ఇప్పుడూ అంతే.

ఆవిడ చూస్తుండగా పప్పు, బీరకాయ కూర వడ్డించిన దల్లా ఆవిడ అటు స్నానానికి వెళ్ళగానే సాంబారు, అప్పడాలు, అరటి కాయ వేపుడు వడ్డించింది. అవకాయ వేసింది. ఆ తరువాత మీగడ పెరుగు దిమ్మరించి, దొడ్లో పండిన అరటి పళ్ళు రెండు వేసింది.

అత్తగారు స్నానం ముగించి చీర కట్టుకుని పూజ ముగించేసరికి అంత గప్‌చిప్ అయిపోతుంది.

భర్త భోజనం చేసి వెళ్ళాక అత్త మామలకు వడ్డిస్తుంది. వాళ్ళెప్పుడూ పథ్యం తిండే తింటారు. ఏదీ తినాలని ఉన్నా పడదని భయపడతారు. పైగా వయసు పై బడింది. చాలా జాగ్రత్తగా ఉండాలనుకుంటారు.

భోజనం ముగించి ముందు ఇంటిలోకి వెళ్ళి చెరో చాప మీదా వాలిపోతారు. మడి. మంచాల మీద రాత్రి భోజ నానంతరం గాని పడుకోరు.

వసుంధరా అలా రాత్రి వరకు మడితోనే ఉండాలి. ముందు ఇల్లంటే, ముందు వీధి వరండా, ఆ తరువాత అడ్డంగా హాలు. హాలుకు అటు ఇటూ రెండు గదులు. వెనక మళ్ళీ వరండా. దాని తరువాత ఖాళీ స్థలం. గచ్చు చేసినది. ఆ తరువాత వెనక ఇల్లు. దానికీ ముందు చిన్న వసారా. ఆ తరువాత సన్నగా పొడుగ్గా హాలు. ఆ హాలుకు ఒక వైపు వంటిల్లు, వేరొక వైపు పడగ్గది. ఎదురు బొదురుగా ఉంటాయి. హాలు తరువాత పెరటి వైపు వసారా. దాని కటు ఇటూ కొట్టు గదులు. ఒక దాంట్లో సామాను, వేరొక దానిలో పప్పులు, ధాన్యాలు.

శేషు భోజనం చేసి తన పడగ్గదిలోకి వెళ్ళిపోయాడు. అత్తమామలు భోజనం చేసి ముందు ఇంట్లోకి వెళ్ళిపోయాక వసుంధర సుష్టుగా కావలసిన వన్నీ వడ్డించుకు తిని, వంటిల్లు చక్క బెట్టుకుని, పడమ టింట్లో చాప పరుచుకుని పడుకుంది.

మధ్య మధ్య తల ఎత్తి ముందు ఇంట్లో అత్తమామలు నిద్రలో మునిగారో, లేదో కనిపెట్టి చూస్తోంది. వారు నిద్ర పట్టనపుడు అటు ఇటూ కదులుతారు. నిద్ర పడితే కదలకుండా పడుకుంటారు. మరి నిద్రపోతే సాయంకాలం వరకు లేవరు. వయసు మళ్ళిన వారేమో తొందరలోనే నిద్రలోకి జారుకుంటారు.

వీళ్ళ భోజనాలు ముగిసే సరికే శేషు చిన్న కునుకు తీసేస్తాడు. ఆ తరువాత పందిరి మంచం మీంచి, పడమ టింటిలోకి తొంగి తొంగి చూస్తాడు వసుంధర కేసి. ఎప్పుడు పాట అందుకుంటుందా అని.

భర్త కేసి కొంటెగా చూస్తూ ముసి ముసిగా నవ్వింది వసుంధర.

ముందు హాల్లో ముసలి ప్రాణాలు కదలడం ఆగింది.

వసుంధర మెల్లిగా పాట అందుకుంది.

"పొదరింటిలో నుంచి పొంచి చూచెద వేల ఎదురుగా రావోయి చంద్రుడా నీవు నా - ఎదురుగా - ఆ -"

శేషూ పాట అందుకున్నాడు. "సఖియ నీ నగు మోము సరిగానక పొదరింట్ల చాటుగా నున్నాడ" అంటూ చెంగున లేచాడు.

సాలూరు రాజేశ్వరరావు, బాలసరస్వతీ రికార్డిచ్చిన పాట అది. సమయానుకూలంగా పాటలు పాడుకుంటారు.

పెద్ద జరీ అంచున్న లుంగీ పంచె, పచ్చని, చందనం చెక్కలాంటి శరీరం, ముందు వైపు గుండు, వెనకవైపు జుట్టు ముడి. చొక్కా ఎప్పుడో గాని తొడుక్కోడు శేషు. విశాలమైన కన్నులతో ఏదో దేవతా స్వరూపంలా ఉంటాడు.

లేచి చందనం చేతులకీ, గుండెలకీ

పాముకున్నాడు. చెంగున లేడిలా ముందు పెరడు దాటి వెనక నున్న పెరటి గుమ్మం తలుపులు తీసి, అందులో కడుగుపెట్టి వెనక్కి తిరిగి చూశాడు. వసుంధర రాక కోసం, అక్కడే నిలబడ్డాడు.

ముందు ఉన్నది చిన్న పెరడు. వెనక ఉన్నది పెద్ద పెరడు.

ముందున్న పెరట్లో పూలమొక్కలు, కూరపాదులు ఎక్కువగా ఉన్నాయి. బంతి, చామంతి, మల్లి, నిత్యమల్లి, గులాబీ, గన్నేరు, మందారం, మునిగోరింట, నందివర్ధనం, నీలిగోరింట ఇలా రకరకాల పూలమొక్కలు, దొండ, బీర, పొట్ల మొదలైన పాదులు, నిమ్మ, దబ్బ, అరటి, కొబ్బరి మొదలైన మొక్క లున్నాయి.

వెనక పెరట్లో ఉన్న వన్నీ చాలా వరకు ఫల వృక్షాలే. ఇది ఉంది, ఇది లేదు - అని లేదు.

మామిడి, జీడి మామిడి, పనస, పంపర పనస, నిమ్మ, దానిమ్మ, బొప్పాయి, బత్తాయి, జామ, గులాబ్‌జామ, సీతాఫలం, సీమరేగి, చింతా, సీమచింతా, బాదం మొదలైన వృక్షాలతో పాటు బొగడ, పారుజాత, పచ్చగన్నేరు, తెల్లగన్నేరు వంటి పూల వృక్షాలు కూడా ఉన్నాయి. పెరడులా ఉండ దది. పెద్ద తోటలా ఉంటుంది. తోట మధ్య పెద్ద నుయ్యి ఉంది. తియ్యని నీ రుంది. పొలం పని వత్తిడి లేనపుడు బావిలోంచి మోటతో నీరు తోడి పాలేర్లు తో టంతా నీరు పారిస్తారు.

వారి పెరట్లో బుట్టల కొద్దీ పువ్వులు, గంపల కొద్దీ పళ్ళు లభిస్తాయి. అందులో కొన్ని దేముని గుళ్ళోకి వెళ్ళిపోతాయి. మరికొన్ని ఊళ్ళోని బంధుమిత్రులకు పంపబడతాయి. చాలా కొద్దిగానే ఇంట్లో మిగులుతాయి.

వాసుదేవరావు దంపతులు భయపడుతూ ఏ కొద్దిగానో తింటారు. మిగతావి వసుంధర దంపతులకు వెక్కసమే అవుతాయి.

వసుంధర ఆలస్యం శేమకి భరించరానిదిగా ఉంది. స్వంత కవిత్వం ప్రారంభించాడు.

"రెమ్మ రెమ్మ నిను రమ్మని పిలిచెను
కొమ్మ కొమ్మనీ, కూయవే కోయిలా కోయిలా
కమ్మ కమ్మనీ గానము సేయవే-

"ఏమి టా పాడ్డం, నిద్ర పోయే వారు లేచిపోతారు. ఇపుడు పాట లెందుకూ మాట్లాడుకుందాం" అంది - శేమని కోప్పడుతూ వసుంధర.

ఆమె పెద్ద పెరట్లోకి వచ్చాక తలుపు గడియ పెట్టేశాడు. తిన్నగా జామ చెట్టు దగ్గరికి వెళ్ళి చెట్టెక్కాడు. చిటారు కొమ్మ నున్న చిలక్కొట్టు పండు కోసం పైపైకి ఎగబాకుతుంటే - కింద నుంచుని చూస్తున్న వసుంధర "వద్దు వద్దు శేమూ" అని అరవడం మొదలు పెట్టింది.

ఏకాంతంలో ఉన్నపుడు అత న్నలాగే పిలుస్తుంది. అతను వినిపించుకోవడం లేదు.

అలిగి, మూతి మూడు వంకర్లు తిప్పి, ఓ చెట్టు చాటుకు తప్పుకుంది.

"ఎవ రేమని నిన్ మేలమాడిరే. ఎవరేమని నిన్ వెక్కిరించిరే
ఎదలో ఏదో గుబులు తోచెనే. ఇది వినియైనా అలక మానవే" పాడుతూ - శేమ చెట్టు దిగాడు.

తాను మరో గున్న మావి మొదట్లోనే ఉన్న కొమ్మెక్కి కూర్చుంది.

"మావి కొమ్మల మందిర ముండగ మండుటెండల, వెరపేతి కోమల మగు నీ గొంతు గానమును. కోతి మూకలు గెలువ గలవే"-

"చాల్లే నీ కవితా గానం. గానం చేస్తే కోయిల పలకదు. కూ - కూ - అని దాని భాషలో కూస్తే, అపుడు పలుకుతుంది" అని **కూ కూ** అని తానూ కూసింది.

ఏ రెమ్మల్లో దాగుందో కోయిల - నిజంగా మారు కూసింది, ఆశ్చర్యం.

సంభ్రమంగా చెట్టు కొమ్మల్లోకి చూపు నిగిడ్చి చూశాడు. అది కనపళ్ళేదు.

"చాల్లే ఇక వసూ, రా" అని. ఆమె చేయి పట్టుకుని కిందికి లాగి చెంత చేర్చుకుని గోడవారనున్న గున్న మావి దగ్గరకు లాక్కుపోయాడు.

ఆ గున్నమావి చాలా పొట్టిగా ఉంటుంది. దాని కొమ్మలు ఆకులు వత్తుగా నేలని తాకుతూ ఉంటాయి.

గుమ్మం వైపు కొమ్మల నలాగే ఉంచి, గోడ వైపు కొమ్మలు నరికి గుమ్మంలా చేశాడు శేమ. దాని లోపల శుభ్రంగా చెక్కించి, తరుచు పేడ నీళ్ళు చల్లిస్తూ ఉంటాడు. అది చల్లని గదిలా ఉంటుంది.

ఆ గున్నమావికి ఓ పక్క సంపెంగి పొద ఉంది. మరొక పక్క గిన్నెమాలతి పందిరి ఉంది. అక్కడ చాపా దిళ్ళూ ఉంటాయని వసుంధరకి తెలుసు. పూలు వత్తుగా చల్లి ఉండటం ఇదే మొదటిసారి చూడ్డం.


కేశవర్ధిని...
పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం



పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె

అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్దిచుక్కల కేశవర్ధినిని ఒక వెంపాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగ లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




OBM 8473/TEL

కేశవర్ధిని
తలనూనె
కేశవర్ధిని ప్రోడక్ట్స్ (మద్రాసు)
మద్రాసు-600 092

చిన్నగా నవ్వుతూ "ఈ పని ఎప్పుడు చేశావు ?" అంటూ పూ లన్నీ ఓ పక్కకు తోసింది. అపుడు ఆ చాప మీద కూర్చుంది.

"అదేం ?" అన్నాడు శేమ.

"మన కింద పూలు నలగడం నా కిష్టం లేదు శేమూ" అంది.

తాను వట్నం వెళ్ళినవుడు సరదావడి కొన్న నైటీ, అక్కడ చాటుగా దాచినది పైకి తీశాడు.

ఆ పట్టు మడి చీర విప్పి అది వేసుకో మన్నాడు.

అది చూసి చాలా సిగ్గువడిపోయింది వసుంధర. వద్దని ఎంత వారించినా శేమ వినలేదు. ధరించక తవ్పదని - "అయితే నువ్వు బైటకి పో" అంది.

శేమ వక్క నున్న నంపెంగ పొదలో దూరి, వెతికి వెతికి నాలుగు వువ్వులు కోసు కొచ్చాడు. పూవులు నాలుగే కాని, ఆ పొద అంతా నిండుగా తావులు నింపేశాయి.

నైటీలో నిండుగా అద్భుత సౌందర్య రాశిగా భాసిస్తున్న వసుంధరని, కనుల వండువగా చూసి వరవశించిపోయాడు. వరవశించి, పాట అందుకున్నాడు-

"ఎవరివో నీ వెవరివో-"

వరుగున వచ్చి వసుంధర అతన్ని పెనవేసుకుపోయింది.

"చాల్లే ఇహ నీ పాటలు" అని అతని పెదవులు మూసేసింది. ఆ ఊపుకు అతను తుళ్ళి - చావ మీద చతికిల బడ్డాడు.

"శేషశయ్యా" అంటూ తాను లేచి ఆమెను తన ఎదపై పొదువుకున్నాడు-

వారి మధ్య పాటలు లేవు, మాటలు లేవు. ఊపిరులే ఊసులాడుకుంటున్నాయి. తమకంతో తనువులు రాసుకుంటున్నాయి. ముద్దులూ క్రమంగా సద్దుమణిగాయి. కనులూ మూతబడ్డాయి. కేవలం ఊపిరులే ఉసురుసు రంటున్నాయి.

ఆ తీగ ఈ తీగలా అల్లుకుపోయారు. ఆ మబ్బు ఈ మబ్బులా కలిసిపోయారు..

శ్రుతిలయల్లా, రాగం తానంలా, పాట పల్లవిల్లా, పూవుతావిలా ఇరువురూ ఏకమై వరవశించిపోయారు.

వధూవరుల మెడలో చిక్కబడ్డ కర్పూరం చెమ్కీదండల్లా కలిసిపోయారు. ఆ పొదలో చిక్కి సొక్కిపోయారు.

## తాహతు

"అయ్యా ఓ వది పైసలు దానం చేయండి."

"వది పైసలకు ఏమొస్తుంది ?"

"ఎదుటి వాని తాహతును బట్టి అడుగుతాను" అన్నాడు యాచకుడు.

చాగావురం

వారి సమయం చాలా అపురూపం.

వారికి మనసు తీర్చుకొనే వీలుంది గాని మైమరచే వీలు లేదు. పగటిపూట అవసరం మేరకే గాని స్వేచ్ఛగా మాట్లాడుకొనే వీలు లేదు. అందుకే పాటలతో రాయబారాలు నడుపుకుంటారు. వలవు పిలువు లందించుకుంటారు.

వారు వయసులో ఉన్న దంపతులే, కాని ప్రతీ రాత్రి కలవడానికి వీలులేదు.

వాసుదేవరావుగారు తిథి, వార, నక్షత్రాలు చూసి ముహూర్తం నిర్ణయించిన శుభరాత్రే వారికి శోభనం రాత్రి. వారిని ఎదిరించకుండా, బాధపెట్టకుండా చాటుమాటుగా ఇలా సరదాలు తీర్చుకుంటారు. ఇది వారికి కష్టంగా కాకుండా, ఇష్టంగా థ్రిల్లింగుగా ఉంటుంది. అపుడవుడు ముందుగా అత్త మామలు లేస్తే తత్తరపడుతుంది వసుంధర.

అత్తగారికి కీళ్ళ నొప్పులు. ఆ ఇంట్లోంచి ఈ ఇంట్లోకి రావడమే కష్టం. వాసుదేవరావుగారు సన్నంగా పొడుగ్గా ఉంటారు. ఆయనకీ నీరసమే. తోస్తే వడిపోయేలా ఉన్నా గొంతు పెద్దదే. గట్టిగానే అరుస్తాడు.

"ఏంటమ్మా, ఆ దొడ్లో ఏం చేస్తున్నారా ?" అని. మధ్య గుమ్మం దగ్గర కొచ్చి అవుడవుడు అరుస్తూ ఉంటాడు.

మొక్కలకి నీళ్ళు పోస్తున్నా మనో - చెట్ల కింద ఆకులు తుడుస్తున్నా మనో, బాదం వప్పులు కొట్టుకు తింటున్నా మనో చెబుతారు.

బాదం కాయలు తినడానికి అనుమతి ఉంది. చెప్పడం బాదం కాయలని చెప్పి తినడం జామకాయలు తింటారు.

ఆ రోజు అలాంటి ప్రమాద మేదీ జరగలేదు.

నైటీ విప్పి మడి చీర కట్టింది వసుంధర.

ఇంతలో కొబ్బరి బొండం కొట్టి నీ రందించాడు శేమ. అతని ప్రేమకు కళ్ళు, మనసు, హృదయం చెమరిస్తూండగా చక చకా వంటింట్లో కొచ్చేసింది వసుంధర.

** ** **

పెళ్ళయి, మూడు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా కొడుక్కు ఇంకా పిల్లా పాపా కలగలేదేమో అని వాసుదేవరావుగారు కొడుకునీ, కోడల్నీ వరీక్ష చేయిద్దామని వక్క నున్న వట్నం తీసుకువెళ్ళారు.

భార్యా భర్త లైన ఇద్దరు డాక్టర్లు అక్కడ ప్రయివేటు నర్సింగ్ హోమ్ నడువుతున్నారు. ఆ నర్సింగ్ హోమ్‌కు తీసుకువెళ్ళారు.

భార్యా భర్త లిద్దర్నీ వరీక్ష చేసి, ఇద్దరి లోనూ ఏ లోపం లే దన్నారు.

డాక్టర్‌కు కొంత ఆశ్చర్యమూ, అనుమానమూ వచ్చి "మీ రిద్దరూ రాత్రులు కలవడం లేదా ?" అని అడిగాడు.

వాసుదేవరావుగారు కొంత సిగ్గువడి, కొంత సంకోచించి చివరికి చెప్పాడు 'దంపతులు మంచి ముహూర్తాల్లో కలిస్తే అందము, ఆరోగ్యము గల సంతానం కలుగుతుందన్న తన నమ్మకాన్ని వివరించాడు.

ఆయన మాటలకి డాక్టరు విరగబడి నవ్వాడు. "మీ వద్ధతి మంచిదే నండీ, పూర్వం ఫామిలీ ప్లానింగ్‌ని ఇలా పాటించేవారు కాబోలు, కాని నేను కొన్ని ముహూర్తాలు చెబుతాను. అయా రోజుల్లో వారిని గదిలోకి వంపండి" అన్నాడు.

డాక్టర్ చెప్పినది విని, హతాశుడై ఇంటి కొచ్చాక కొడుక్కి చెప్పారు. మంచి సంతానం కలిగే అదృష్టం కొడుక్కి లే దనుకుంటూ నిట్టూర్చాడు.

ఇక తాయారమ్మగారు డాక్టరు చెప్పిన సలహాలు పాటించడానికి వల్ల కాదు పొమ్మంది. తనలా తన కోడలకి కడువు శోకం రాకూడ దంది. "ఎపుడు వడితే అవుడు కలిస్తే హీన సంతానం కలుగుతుంది" అని మొత్తుకుంది.

శేమ చిరునవ్వు నవ్వుతూ అన్నాడు - "వద్దు నాన్నగారూ, ఆ డాక్టర్ సలహాలు మన కొద్దు. కలిగి నవుడే సంతానం కలుగుతుంది. మీరు పెట్టిన ముహూర్తాల్లోనే మేం కలుస్తాం" అని.

ఈ రాద్ధాంత మంతా వడమ టింటిలోంచి వసుంధర వింటూనే ఉంది. ఆమెకు నవ్వూ ఏడువూ రెండూ వచ్చాయి.

ఆ మరునాడు పొదరింట్లో శేమ. "వసూ, మన మింక ఫామిలీ ప్లానింగ్ విరమిద్దామా ?" అని చెవి దగ్గర గుసగుస లాడాడు.

ముసిముసిగా నవ్వుతూ అతని పెదవులు మూసేసింది వసుంధర.

